# పెన్ పవర్

ప్రజాగళానికి అక్షర రూపం తెలుగు దిన పత్రిక

## తూర్పుగోదావరి

బుధవారం 11, ఏప్రిల్ 2018 పేజీలు 8


# సాంకేతిక సత్తా చాటాల్సిందే

- నిర్మాణాత్మక అడుగులతోనే భవిష్యత్తు జాడలు
- జవహర్ స్ఫూర్తితో ప్రయాణం
- మానవ వనరుల అభివృద్ధికి ప్రాధాన్యత

కాకినాడ రూరల్, పెన్‌పవర్ : సాంకేతిక విద్యాబోధనలో సత్తా చాటాల్సిందేనంటూ జెఎన్‌టియుకె ఇన్‌ఛార్జి విసి ప్రొ. ఎస్.రామకృష్ణారావు పేర్కొన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించి అనంతరం కార్యాలయానికి ప్రవేశించారు. ఈ సందర్భంగా జవహర్‌లాల్ నెహ్రూకి ఇష్టమైన గులాబీ రేకులతో, పూలదండలతో జెఎన్‌టియుకె మెయిన్ గేట్‌లో ఉన్న విగ్రహంపై పూలవాన కురిపించారు. తొలి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఏర్పాటైన జెఎన్‌టియుకె తన విద్యార్థులను సాంకేతిక సామర్థ్యాల పెంపుదలతో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. మహామహుల త్యాగఫలాలను గుర్తుచేసుకుంటూ తమకు నిర్దేశించిన పనులను పూర్తిచేసుకుంటూ ప్రతీ ఒక్కరూ దేశ అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన

■ మిగతా 2లో



# విద్యార్థి కేంద్రీకృత బోధనకు ప్రాధాన్యత



- ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను తీర్చిదిద్దాల్సి ఉంది
- ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తేనే ఫలితాలు
- సిబ్బంది సమావేశంలో జెఎన్‌టియుకె విసి కృష్ణారావు

కాకినాడ రూరల్, పెన్‌పవర్ : సాంకేతిక విద్యాబోధనను విద్యార్థి కేంద్రీకృతంగా అందించినప్పుడే సత్ఫలితాలు లభిస్తాయని జెఎన్‌టియుకె విసి సుంకర రామకృష్ణారావు పేర్కొన్నారు. జెఎన్‌టియుకె కాన్ఫరెన్స్ హాలులో జెఎన్‌టియుకె అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ప్రస్తుతం పనిచేస్తున్న విధానాన్ని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ అధ్యాపకుడు వృత్తికి అంకితభావంతో సేవ చేయాలన్నారు. యూనివర్సిటీని ఉన్నత శిఖరాలకు చేర్చేలా తమ వంతు ప్రయత్నాలను మెరుగుపర్చాలన్నారు. ఏ విశ్వవిద్యాలయానికైతే ప్రవేశాలు ఎక్కువ శాతం జరుగుతాయో ఆ విశ్వవిద్యాలయం తనదైన ముద్రను ఏర్పర్చుకుంటుందన్నారు. ముఖ్యంగా యూనివర్శిటీలో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని దానిని అవలంభించేందుకు, విద్యార్థులకు శిక్షణనిచ్చేందుకు గట్టి చర్యలు చేపట్టాలన్నారు. థియరీపై కాకుండా ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను పెంపొందించేలా ప్రయత్నం చేయాలని, విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించాలని, వర్చువల్ ల్యాబ్‌లను అభివృద్ధిపర్చాలని, వ్యవస్థాపకతకు ఎక్కువ ప్రాముఖ్యతనివ్వాలన్నారు. విద్యార్థులు ఉద్యోగాలకై ప్రాకులాడకుండా వ్యవస్థాపకులుగా ఎదిగేందుకు ప్రోత్సహించాలన్నారు. క్రీడలలో ఆసక్తి చూపే విద్యార్థులకు రెండు క్రెడిట్స్ అదనంగా ఇవ్వాలని, రూ.2వేలు ఫెలోషిప్ ఇచ్చేలా ప్రయత్నాలు చేయాలన్నారు. క్యాంపస్‌లో గ్రీన్ ఫెన్సింగ్ సిస్టమ్‌ను అభివృద్ధిపర్చి పర్యావరణ పరిరక్షణకై పాటుపడాలన్నారు. పరిసర ప్రాంత పరిశ్రమలతో అనుసంధానమై ఇండస్ట్రీ ఇంటరాక్షన్ కార్యక్రమాలపై దృష్టి సారించాలన్నారు. మహిళా సాధికారతను పెంపొందించేందుకు గృహిణులకు కంప్యూటర్ శిక్షణను ఉచితంగా అందించేలా రూపకల్పన చేయాలన్నారు. ఇంక్యుబేషన్ సెంటర్‌లో విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందించి వారి సృజనాత్మకతను ఒడిసి పట్టుకుని అంకురార్పణలకు, అన్వేషణలకు, పరిశోధనలకు పెద్దపీట వేయాలని ఇన్‌ఛార్జి విసి ప్రొ.ఎస్.రామకృష్ణారావు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొ.కె.పూర్ణానందం, ఓఎస్‌డి ప్రొ.కెవి.రమణ, రిజిస్ట్రార్ ప్రొ.వివి.సుబ్బారావు, డైరెక్టర్లు, ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక సత్తాచాటాల్సిందే

(మొదటిపేజీ తరువాయి)

విశ్వవిద్యాలయంగా పేరుపొందిన జెఎన్‌టియుకెలో మానవ వనరుల అభివృద్ధి కూడా అంతే ప్రతిష్టాత్మకమన్నారు. పలువురు కాంట్రాక్టర్ అధ్యాపకులకు రెగ్యులర్ ఉద్యోగ పరీక్షల రాసేందుకు అవకాశం కూడా ఇచ్చినట్టు చెప్పారు. బ్యాక్‌లాగ్ పోస్టులతో కలిపి 41 ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉందన్నారు. ప్రస్తుతం 21 ఉద్యోగాలకు సుమారు 4000 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారన్నారు. రెగ్యులర్ నియామకాలతో మరింత సమర్థవంతంగా విద్యాబోధనను మెరుగు పరిచే విధంగా అందరూ పనిచేయాలని కోరారు. జెఎన్‌టియుకె రిజి స్ట్రార్ సుబ్బారావు, రెక్టార్ పూర్ణానందరావు, అన్ని విభాగాల డైరెక్టర్లు, సిబ్బంది నెహ్రూ విగ్రహానికి నివాళులు అర్పించినవారిలో ఉన్నారు.